క్లుప్తంగా

విద్యార్థికి లయన్స్ క్లబ్ సాయం



పిట్లం(జుక్కల్) : జేఈఈలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జమ్ము ఐఐటీలో సీటు సాధించిన మండలంలోని పోతురెడ్డిపల్లి తండాకు చెందిన విద్యార్థి మెగావత్ అనిల్‌కు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ. 25 వేల ఆర్థికసాయం అందజేశారు. మండల కేంద్రంలోని బ్లూబెల్స్ పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సన్మానించి, అతని పైచదువుల కోసం ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో లయన్ సంజీవ్‌రెడ్డి, అధ్యక్షులు కాశిరెడ్డి, కార్యదర్శి వేణు గోపాల్, కోశాధికారి బాలు, జోన్ చైర్మన్ కిషన్ పాల్గొన్నారు.

గురువుకు సన్మానం



కామారెడ్డి అర్బన్: అష్టావధాని, పద్యగాన కోకిల డాక్టర్ బోచ్కర్ ఓంప్రకాష్ తన పరిశోధన గ్రంథం 'నానారాజ సందర్శనం' ను తన విద్యనేర్పిన గురువు, ప్రముఖకవి, రచయిత, ఉస్మానియా, శాతవాహన విశ్వవిద్యాలయాల ప్రాచ్యభాషా విభాగం పూర్వ పీఠాధిపతి, డాక్టర్ అయాచితం నటేశ్వరశర్మకు అంకితం చేసి సమర్పించారు. ఈ సందర్భంగా ఓంప్రకాష్ నటేశ్వరశర్మ–అరుణకుమారి దంపతులను సన్మానించారు. శిష్యుడు తనంగా ఎదిగినందుకు ఓంప్రకాష్‌ను నటేశ్వరశర్మ అభినందించారు.

ఎల్లారెడ్డికి తరలిన కాంగ్రెస్ నాయకులు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆధ్వర్యంలో ని ర్వహించిన బోనాల ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ మండల అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, మహేందర్ రెడ్డి, రాజు, వెంకట్‌రాంరెడ్డి, షౌకత్‌అలీ తదితరులున్నారు.

తాడ్వాయి మండలంలో వాహనాల తనిఖీ



తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండలంలోని కామారెడ్డి–ఎల్లారెడ్డి ప్రధాన రహదారిలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఏఎస్సై సంజీవులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



కామారెడ్డి రూరల్ : అఖిల భారత విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఓంకార్ భవన్‌లో ఆగస్టు ఒకటి రెండు తేదీల్లో ఏఐఎండీఎస్ జాతీయ జనరల్ బాడీ సమావేశాలను సక్సెస్ చేయాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఆదివారం కరపత్రాలను ఆవిష్కరించారు. ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కార్యదర్శి జబ్బార్ నాయక్, సభ్యులు వెంకటేష్ అనిల్, భరత్, శివ, ఆదిత్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలపై అధికారుల చిన్నచూపు

కామారెడ్డి రూరల్ : ప్రభుత్వ వసతిగృహాలపై అధికారులు చిన్నచూపు చూస్తూ వసతి గృహాలను పర్యవేక్షించడం లేదని ఏబీవీపీ జిల్లా హాస్టల్ కన్వీనర్ ఖలీల్ అన్నారు. శాఖ ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. జిల్లావ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ హాస్టల్లో సరైన వసతులు లేక మెనూ ప్రకారం భోజనం అందక, విద్యార్థులు అవస్థలు పడుతున్నారన్నారు.

స్టేడియంలో వసతులు కల్పించాలి

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియంలో మౌలిక వసతులు, ఇండోర్ స్టేడియంలో కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, స్విమింగ్ పూల్‌లు ఏర్పాటు చేయాలని సెపక్ తక్రా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లవెల్లి కరుణాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీకి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బడ్జెట్‌లో క్రీడాలకు ప్రాధాన్యత ఇచ్చినందున కామారెడ్డి ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధికి నిధులు కేటాయింపజేయాలని షబ్బీర్‌అలీని కోరారు. స్టేడియంలో వివిధ క్రీడాలకు కోచ్‌లను నియమించాలన్నారు.



ఎల్లారెడ్డి పట్టణంలో బోనాలు సమర్పించేందుకు వెళ్తున్న గొర్రె పొట్టేలు పలారం బండి



భిక్కనూరులో బోనాలు సమర్పిస్తున్న మహిళలు



దోమకొండలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో..



దోమకొండలో బోనాలు సమర్పిస్తున్న మహిళలు



ఎల్లారెడ్డిలో ముత్యాల పోచమ్మ అమ్మవారికి పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న ఎమ్మెల్యే, ఎంపీ



గోలిలింగాలలో బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు



ఎల్లారెడ్డిలో పూజలు చేస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



ఎల్లారెడ్డిలో హైదరాబాద్ యువతుల నృత్యం

ఊరూరా బోనాల జాతర

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాస బోనాల జాతర కామారెడ్డి జిల్లాలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఆదివారం అన్ని గ్రామాలు, పట్టణాల్లో అమ్మవార్లకు మహిళలు బోనాలు తీశారు. పోతరాజుల నృత్యాలు, శివసత్తుల పూనకాలతో అమ్మవార్ల గద్దెల వద్ద సందడి నెలకొంది. ప్రజలు కోళ్లు, మేకలతో మొక్కలు తీర్చుకున్నారు. పాడిపంట చల్లగా ఉండాలని, కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవార్లకు ప్రణమిల్లారు.

– సాక్షి నెట్‌వర్క్



నస్రుల్లాబాద్‌లో..



ఎల్లారెడ్డిలో బోనాలతో శోభాయాత్ర



బీర్కూర్‌లో వనదేవతలకు పూజలు





జుక్కల్‌లో ఎల్లమ్మకు బోనాలు తీసుకెళ్తున్న గౌడ కులస్తులు



మద్నూర్‌లో బోనాలతో..



మద్నూర్‌లో అమ్మవారి ఆలయం వద్ద భక్తులు



నిజాంసాగర్‌లో గంగమ్మకు పూజలు



మాందాపూర్‌లో కోట మైసమ్మకు బోనాలు



దేవునిపల్లిలో..



కామారెడ్డి పట్టణంలో..



బాన్సువాడ రూరల్‌లో..

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





ఎల్లారెడ్డిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు, తాడ్వాయిలో..

ఎల్లారెడ్డి : ఎల్లారెడ్డిలో ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు, ఎంపీ సురేశ్‌షెట్కార్ ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొంది సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులు రావడంతో వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సాయిబాబా, కాంగ్రెస్ నాయకులు ఆరీఫ్, గయాజుద్దిన్ తదితరులున్నారు.

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్ ఆదేశాల మేరకు బాధితులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. తాడ్వాయికి చెందిన వేణుగోపాల్, రాజిరెడ్డితో పాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 25 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను అందజేశారు. పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, నాయకులు శ్యాంరావు, రాంచంద్రం తదితరులున్నారు.

బాధిత కుటుంబానికి నిత్యావసరాల పంపిణీ



భిక్కనూరు : అవయవదానం చేసి నలుగురికి ప్రాణభిక్ష పెట్టిన పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన మెట్టు ప్రవీణ్ కుటుంబానికి భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్ ఆదివారం నిత్యావసర వస్తువులను అందజేశారు. పేదరికంలో ఉన్న ప్రవీణ్ కుటుంబానికి భిక్కనూరు సీఐ సంపత్‌కుమార్, ఎస్సై సాయికుమార్‌లు మూడు నెలలకు సరిపడా రూ. 6వేల విలువైన నిత్యావసరాలు అందజేశారు. దీంతో సిద్దరామేశ్వర ట్రస్ట్ ప్రతినిధులు ప్రవీణ్ కుటుంబానికి ఈ సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిద్దరామేశ్వరట్రస్టు ప్రతినిధులు సంతోష్, సురేష్‌రెడ్డి, రవి, నరేష్, రాజేందర్‌లు పాల్గొన్నారు.

బజరంగ్ దళ్ నగర కమిటీ కార్యవర్గం



కామారెడ్డి అర్బన్ : బజరంగ్‌దళ్ కామారెడ్డి నగర శాఖ నూతన కమిటీ కార్యవర్గాన్ని జిల్లా కార్యదర్శి తుమ్మల కృష్ణ ప్రకటించారు. బజరంగ్ దళ్ నగర సంయోజక్‌గా కే రామస్వామి, సహ సంయోజక్‌గా ఎస్ వినోద్‌కుమార్, ప్రముఖ్‌గా హరిబాబు, గోరక్ష ప్రముఖ్ యు నవీన్, ప్రచార ప్రముఖ్‌గా భరత్ కుమార్, ముదాం హరీశ్ ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక శిశుమందిర్‌లో నిర్వహించిన సమావేశంలో విశ్వహిందు పరిషత్ జిల్లా అధ్యక్షుడు గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు గంగారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లిరాజు, పట్టణ అధ్యక్షుడు వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి వంగ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సయ్య పటేల్ సమాధికి మొక్కులు



నిజాంసాగర్(జుక్కల్) : అమ్మవారి ఆలయాల్లో పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడం దైవ కార్యంగా భావిస్తాం. సమాధిని దేవుణి గుడిలా కొలుస్తూ, ప్రతీ ఏటా ఆనవాయతీగా వర్షాకాలం ఆషాఢమాసం, వన భోజనాల సమయంలో పేలాలు పోసి కొబ్బరి కాయలు కొట్టి, కోళ్లతో మొక్కులు చెల్లిస్తున్నారు. ఆదివారం మహమ్మద్ నగర్ మండలం గున్కుల్ గ్రామంలో నర్సయ్య పటేల్ సమాధికి గ్రామస్తులు పూజించి మొక్కులు చెల్లించారు. దశాబ్దాల కిందట వింత వ్యాధులను ఎదురొడ్డి నర్సయ్య పటేల్ గ్రామస్తులను ఆదుకున్నాడని గ్రామస్తులు పేర్కొంటారు. అప్పటి నుంచి ఆషాఢ మాసంలో నర్సయ్య పటేల్ సమాధికి గ్రామస్తులు మొక్కులు చెల్లించుకున్నారు.

బీజేపీ గిరిజన మోర్చా మండల కమిటీ ఎన్నిక



బాన్సువాడ రూరల్ : బీజేపీ పార్టీ గిరిజన మోర్చా బాన్సువాడ గ్రామీణ మండలం అధ్యక్షుడిగా ప్రకాష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ఆర్ మోహన్, రాజేష్, సందీప్ ప్రధాన కార్యదర్శిగా సురేష్‌నాయక్, కార్యదర్శులుగా రతన్, శోభన్, కోశాధికారిగా చంటిని ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా సుధాకర్, నరేష్, సాయిరాం, ప్రశాంత్, నవీన్, రమేశ్‌ను ఎన్నుకున్నట్లు బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు నవీన్‌నాయక్ తెలిపారు.

తరగతి గదుల నిర్మాణానికి విరాళం



విరాళాన్ని అందజేస్తున్న సుభాష్‌రెడ్డి

బీబీపేట: మండలంలోని జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి క్యాసంపల్లి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల బోధన కోసం మూడు తరగతి గదుల నిర్మాణానికి రూ. 1.50 లక్షలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన కొందరు ఆదివారం సుభాష్‌రెడ్డి ఇంటి వద్దకు వచ్చి విషయాన్ని తెలియజేయడంతో వెంటనే విద్యార్థుల భవిష్యత్ కోసం నిర్మాణానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా సుభాష్‌రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, మట్ట శ్రీనివాస్, అశోక్, రాంరెడ్డి, భూమాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

'చలో ఢిల్లీ' పోస్టర్ల ఆవిష్కరణ



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్‌టీఎస్ ఆధ్వర్యంలో అధివారం చలో ఢిల్లీ మాదిగల మహాధర్నా కార్యక్రమం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీస్ టీఎస్ మండల అధ్యక్షులు రవీందర్ మాట్లాడుతూ బీజేపీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని కోరుతూ ఆగస్టు 9వ తేదీన చలో ఢిల్లీ మాదిగల మహాధర్నా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి తదితరులున్నారు.

ఎస్సైకి ఘన సన్మానం



పెద్దకొడప్‌గల్(జుక్కల్) : మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో పదవీబాధ్యతలు స్వీకరించి ఎస్సై మహేందర్‌ను అధివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మహేందర్ మాట్లాడుతూ విధి నిర్వహణ, శాంతిభద్రతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి, నాయకులు శామప్ప, పండరి, రశీద్, శంకర్, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ సంబురాలు



గోధుమ బుట్టలతో యువతులు

సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండలంలోని వజ్జపల్లి తండా, యాచారం గ్రామాల్లో ఆదివారం గిరిజనుల సాంప్రదాయ వేడుకైన తీజ్ సంబురాన్ని యువతులు ఘనంగా నిర్వహించారు. యువతులు మొలకెత్తిన గోధుమ బుట్టలను తలపై పెట్టుకుని ఊరేగింపు నిర్వహించి, గిరిజన సాంప్రదాయ పాటలు పాడుతు స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలలో నిమజ్జనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లత రమేశ్, అనిల్‌కుమార్, మోహన్, దేవిసింగ్, విజయ్, బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, సాయాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ముళ్ల పొదలను తొలగించండి



దోమకొండ: దోమకొండ మండల కేంద్రంలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ముళ్ల పొదల, పిచ్చిమొక్కలతో కార్యాలయానికి వచ్చే క్రయ విక్రయదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమకొండతో పాటు భిక్కనూరు, మాచారెడ్డి, బీబీపేట, రాజంపేట మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు ప్రతి నిత్యం ఇక్కడికి రిజిస్ట్రేషన్ కోసం వస్తుంటారు. కాగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం చుట్టు పిచ్చిమొక్కలు పెద్ద ఎత్తున పెరిగాయి. వాటిని వెంటనే తొలగించాలని వారు కోరుతున్నారు.

భారీ వృక్షాల నరికివేత

రామారెడ్డి : రామారెడ్డి మండల వ్యాప్తంగా రోడ్లకిరువైపులా గతంలో మొక్కలు నాటారు. ప్రస్తుతం అవి వృక్షాలుగా మారడంతో విద్యుత్ తీగలకు తగులుతున్నాయనే సాకుతో వాటిని ఆదివారం నరికేశారు. విద్యుత్‌తీగలకు కిందే మొదట మొక్కలు నాటడమెందుకుని తర్వాత నరికేయడం ఎందుకుని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నేడు తాడ్వాయిలో ప్రజావాణి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): తాడ్వాయి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ రహిమొద్దీన్ తెలిపారు. ఈ ప్రజావాణి ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగుతుందని, ఈ కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు హాజరవుతారన్నారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు ఏమైన సమస్యలు ఉన్నట్లయితే ఈ ప్రజావాణిలో ఫిర్యాదులు చేసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామన్నారు.

అధ్వానంగా చిన్నఎక్లార–కొడిచర రోడ్డు..



మద్నూర్(జుక్కల్) : నూతన ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలపై పరిష్కరిస్తున్నప్పటికీ మా గ్రామానికి గల రోడ్డును మాత్రం పట్టించుకోవడం లేదని చిన్న ఎక్లార, కోడిచిర గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని చిన్న ఎక్లార, కోడిచిర గ్రామాలకు వెళ్లే రహదారిపై అడుగడుగునా గుంతలు పడి తీవ్ర ఇబ్బందులు అవుతున్న కొత్త రోడ్డు వేయడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు. గ్రామానికి రావాలంటే రోడ్డు వల్ల నరకయాతన అనుభవిస్తున్నామని కనీసం రోడ్డుకు ప్యాచ్ వర్క్ అయినా చేపట్టాలని గ్రామస్తులు పేర్కొంటున్నారు.